త్వరలో కరెంటు షాక్

- నవంబర్ నుంచి పెరగనున్న ధరలు
- టారిఫ్‌పై ఈఆర్సీ బహిరంగ విచారణ
- 23న హైదరాబాద్, 24న నిజామాబాద్
- 25న సిరిసిల్లలో విచారణ షెడ్యూల్
- ప్రజలపై 'ఫిక్స్‌డ్' బాదుడు

హైదరాబాద్, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో విద్యుత్తు చార్జీల ధరలు నవంబర్ నుంచి పెరగనున్నాయి. దాదాపు రూ. 1200 కోట్ల మేర ప్రజలపై భారం వేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. హెచ్‌టీ క్యాటగిరీలో విద్యుత్తు చార్జీల పెంపు, ఎల్‌టీ క్యాటగిరీలో నెలకు 300 యూనిట్లకు పైగా వాడే వారికి ఫిక్స్‌డ్ చార్జీలను పెంచేందుకు అనుమతించాలని ఈఆర్సీ ముందు డిస్కంలు ప్రతిపాదించాయి. ఎల్‌టీ క్యాటగిరీలో ప్రతి కిలోవాట్‌కు రూ. 10 ఫిక్స్‌డ్ చార్జీలుగా వసూలు చేస్తుండగా, ఇప్పుడు కిలోవాట్‌కు 30 రూపాయలు పెరగనుంది. ఇలాంటి వినియోగదారులు 26 లక్షల మంది ఉన్నారు. ఈ పెంపుతో రూ. 400 కోట్లను డిస్కంలు రాబట్టుకోనున్నాయి. హెచ్‌టీలో 11కేవీ, 33కేవీ, 132 కేవీ కెపాసిటీ కనెక్షన్లకు వేర్వేరు చార్జీలుండేవి. 33 కేవీకి యూనిట్‌కు రూ. 7.15, 11 కేవీకి యూనిట్‌కు రూ. 7.65, 132 కేవీ ఆపైన యూనిట్‌కు రూ. 6.62 చొప్పున వసూలు చేస్తున్నారు. ఇకపై అన్ని క్యాటగిరీల వారికి యూనిట్‌కు రూ. 7.65 చొప్పున వసూలు చేసేందుకు అనుమతించాలని డిస్కంలు కోరాయి. దీంతో ఆయా వినియోగదారులపై రూ. 800 కోట్ల భారం పడనుంది. ఈఆర్సీ చైర్మన్, సభ్యుల కాలపరిమితి ఈ నెల 29తో ముగియనుంది. ఈనేపథ్యంలో డిస్కం ప్రతిపాదనలకు ఈఆర్సీ అనుమతిని వ్వడం లాంఛనంగానే కనిపిస్తున్నది. ఇదే జరిగితే నవంబర్ ఒకటి నుంచి పెంచిన చార్జీలు అమల్లోకి వస్తాయి.

బహిరంగ విచారణలు షురూ

విద్యుత్తు సంస్థలు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) బహిరంగ విచారణలు చేపట్టింది. సోమవారం జెన్‌కో ఫిక్స్‌డ్ ఛార్జీలు, ట్రూప్ అప్ చార్జీలపై టీజీఈఆర్సీ బహిరంగ విచారణ జరిపింది. ఇంధన సర్దుబాటు చార్జీల కింద రూ. 963.18 కోట్లకు అనుమతించాలని జెన్‌కో కోరింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ట్రూ అప్ చార్జీలు, 2024-25 నుంచి 2028-29 కాలానికి (ఐదో నియంత్రణ కాలానికి) మల్టీ ఇయర్ టారిఫ్‌పై విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) సోమవారం బహిరంగ విచారణ జరిపింది. టీజీజెన్‌కో సమర్పించిన పిటిషన్‌పై తొలుత జెన్‌కో అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయగా, ఆ తర్వాత పలు ఎఫ్‌టీసీసీఐ, తెలంగాణ స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్, స్టీల్ రంగ నిపుణులు తమతమ అభ్యంతరాలు వ్యక్తంచేశారు. ట్రాన్స్‌కో దాఖలు చేసిన రూ. 16, 346 కోట్ల ఏఆర్ఆర్ పిటిషన్‌పై ఈఆర్సీ మంగళవారం విచారణ జరపనుంది. 23న టీజీఎస్పీడీసీఎల్ పిటిషన్‌పై హైదరాబాద్‌లో, 24న టీజీఎస్పీడీసీఎల్ పిటిషన్‌పై నిజామాబాద్‌లో, 25న సెస్ దాఖలు చేసిన పిటిషన్‌పై సిరిసిల్లలో ఈఆర్సీ బహిరంగ విచారణలు జరపనుంది.

కొత్త స్టేషన్లు 65 శాతమే పనిచేస్తే ఎలా?

కొత్త విద్యుత్తు ప్లాంట్లు 65 శాతమే పనిచేస్తే ఎలా అని ఎనర్జీ కన్సల్టెంట్ రణదీప్ ప్రశ్నించారు. ఇవి 85 శాతం పనిచేయాల్సి ఉండగా, కొన్ని 65 శాతమే పనిచేస్తున్నాయని, దీంతో నష్టాలొస్తున్నాయని పేర్కొన్నారు. తక్షణ విద్యుత్తు అవసరాలు తీర్చేందుకు బయట అధిక ధరలకు విద్యుత్తును కొనుగోలు చేయడం, స్వల్పకాలిక ఒప్పందాలు చేసుకోవాల్సి వస్తున్నదని తెలిపారు. పరిశ్రమలే డిస్కంలకు వెన్నెముకలాంటివని, కానీ డిస్కంల చర్యలు పరిశ్రమలను నిరుత్సాహపరిచేలా ఉన్నాయని విమర్శించారు. పిటిషన్ల దాఖలు తర్వాత అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు తక్కువ సమయం ఇస్తున్నారని, ఇది సరికాదని పేర్కొన్నారు. అధ్యయనం చేసి, అభ్యంతరాలు వ్యక్తం చేసేంత సమయం తమకు ఇవ్వడం లేదని పేర్కొన్నారు.

ప్రజలపై మోయలేని భారం

ట్రూ అప్ చార్జీల పెంపునకు విద్యుత్తు సంస్థలు పేర్కొన్న కారణాలు సహేతుకం కాదని సెంటర్ ఫర్ పవర్ స్టడీస్ ప్రతినిధి వేణుగోపాలరావు అభ్యంతరం వ్యక్తంచేశారు. విద్యుత్తు ప్లాంట్ల పీఎల్ఎఫ్ సామర్థ్యం పెరిగితే ఇన్సెంటివ్‌లు ఇస్తున్నట్టేనని, పీఎల్ఎఫ్ పడిపోతే జరిమానాలు ఎందుకు విధించడం లేదని ప్రశ్నించారు. విద్యుత్తు ప్లాంట్లల్లో సామర్థ్యాని కంటే తక్కువగా విద్యుత్తును ఉత్పత్తి చేసి, ఓపెన్ మార్కెట్‌లో విద్యుత్తును కొనడంతో ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. తాము 25 ఏండ్లుగా సూచనలిస్తున్నా, వాటిని పరిగణిలోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.

ప్రజలపై 18 వేల కోట్ల భారం

మొదటిపేజీ తరువాయి...

సమర్పించినట్టు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ప్రభుత్వ అనాలోచిత, అసంబద్ధ నిర్ణయాలతో రాష్ట్ర పారిశ్రామిక రంగం తిరోగమనం పాలవుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. తెలంగాణ విద్యుత్తు సరఫరా సంస్థలు రూ.963 కోట్ల ట్రూ అప్ చార్జీలు, రూ.16,364 కోట్ల విద్యుత్తు చార్జీలు, ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ.1,200 కోట్ల విద్యుత్తు చార్జీల పెంపు అనుమతి కోరుతూ ప్రతిపాదించాయని, ఆ పిటిషన్లను తిరస్కరించాలని కోరారు. ప్రభుత్వం సమర్పించిన చార్జీల పెంపు ప్రతిపాదనలను ఆమోదిస్తే రాష్ట్ర ప్రజలపై భారం పడటమే కాకుండా దాని ప్రభావం రాష్ట్ర ప్రగతిపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

పారిశ్రామిక ప్రగతి తిరోగమనం

ప్రస్తుత పరిస్థితుల్లో పెంపు ఏమాత్రం మంచిది కాదని విద్యుత్తు రంగ నిపుణులు పేర్కొంటున్న ఉదంతాలను కేటీఆర్ ఉదహరించారు. వినతి పత్రం ఇచ్చిన అనంతరం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కుటీర పరిశ్రమలు కుదేలవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను మిగితా పరిశ్రమలను ఒకే గాటన కట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నదని, అలా జరిగితే వాటికి చావుదెబ్బేనని చెప్పారు. సిరిసిల్ల లాంటి ప్రాంతంలో ఎల్‌టీ కనెక్షన్లను ఎస్టీ కనెక్షన్లుగా మార్చితే పడే భారాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల, నల్లగొండ, కాటేదాన్‌లో 40వేల మరమగ్గాలు ఉన్నాయని ఉదహరించారు.

గృహ వినియోగదారులపై 5 రెట్ల పెంపు

విద్యుత్తు చార్జీల పెంపుతో గృహ వినియోగదారులకు పెనుభారం పడనుందని కేటీఆర్ ఆందోళన వ్యక్తంచేశారు. గృహ వినియోగదారలకు నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్ విద్యుత్తు చార్జీని ప్రస్తుతం రూ.10 వసూలు చేస్తున్నారని,ఆ ఫిక్స్‌డ్ చార్జీని రూ.10 నుంచి రూ.50కి అంటే ఐదు రెట్లు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని చెప్పారు.

అన్ని పరిశ్రమలు ఒకే క్యాటగిరీలోనా?

'సిరిసిల్లలో నడిపే సాంచాలను, అదానీ పరిశ్రమను ఒకే గాటన కడతారా? దీన్నేమనాలి? అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా ఇలా పరిశ్రమలను ఒకే క్యాటగిరీలోకి తేలేదని గుర్తుచేశారు. 11కేవీ, 33 కేవీ, 132 కేవీ, 220 కేవీ కింద పరిశ్రమలు ఉంటాయని,అన్నింటినీ ఒకే క్యాటగిరీలోకి తేవడం రాష్ట్ర పురోగతికి గొడ్డలిపెట్టు వంటిదని చెప్పారు. సిరిసిల్ల, నల్లగొండ, కాటేదాన్ తదితర ప్రాంతాల్లో ఉన్న పవర్‌లూం సెక్టార్‌లో 10హెచ్‌పీలో 50శాతం సబ్సిడీ వచ్చేదని, కొత్త ప్రతిపాదనల వల్ల వారికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని చెప్పారు.

పదేండ్లలో పైసా పెంచలే

బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో విద్యుత్తు సంస్థలు అనేక పర్యాయాలు చార్జీలు పెంచుతామని ప్రతిపాదనలు తెచ్చాయని, వాటిని కేసీఆర్ నిర్ద్వంద్వంగా తిరస్కరించారని కేటీఆర్ గుర్తుచేశారు. విద్యుత్తు సంస్థలు ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.12,500 కోట్లకు ప్రతిపాదిస్తే వాటిని కేసీఆర్ తిరస్కరించారని తెలిపారు. చార్జీల పెంపును ఒప్పుకోబోమని, ప్రభుత్వమే భరిస్తుందని, వినియోగదారులపై భారం వేసేది లేదని కేసీఆర్ పేర్కొన్న విషయాన్ని ఉదహరించారు. అప్పుడు నెలకు రూ. 1000 కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరించిందని చెప్పారు. విద్యుత్తు ఆధారిత కుటీర పరిశ్రమలు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తును ఇచ్చింది దేశంలో ఒక్క తెలంగాణ మాత్రమేనని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డనాడు తెలంగాణలో స్థాపిత విద్యుత్తు 7,700 మెగావాట్లు ఉంటే దాన్ని 24,000 మెగావాట్లకు పెంచిన క్రాంతిదర్శి కేసీఆర్ అని కొనియాడారు. విద్యుత్తును అందుబాటులోకి తేవడం వల్ల ఎంతోమందికి ఉపాధి అవకాశాలు పెంచామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్తును వ్యాపార వస్తువులా చూస్తున్నదని విమర్శించారు.

ఇప్పటికే పరిశ్రమలు తరలిపోతున్నయ్

ప్రభుత్వ అనాలోచిత చర్యలతో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు ఒక్కొక్కటిగా తరలిపోతున్నాయని, తాజా ప్రతిపాదనలతో కొత్త పరిశ్రమలు పెట్టాలనుకునేవారికి అడ్డుకట్ట వేసినట్టవుతుందని కేటీఆర్ వాపోయారు. కేసీఆర్ తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలతో లక్ష మందికి ఉపాధి కల్పించేందుకు ఫాక్స్‌కాన్ కంపెనీ ముందుకొచ్చిందని, కొంగరకలాన్‌తో తొలిదశలో 25వేల మందికి ఉపాధి కల్పించేందుకు సిద్ధమైందని, ప్రభుత్వ చేష్టలతో ఫాక్స్‌కాన్ విస్తరణ ఉంటుందా? ఉండదా? అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. చెన్నైలో రూ. 13,800 కోట్ల పెట్టుబడులు పెడ్తామని, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రాలో ఆలోచిస్తున్నామని ఆ సంస్థ ప్రతినిధులు ఇటీవల ప్రధానిని కలిసిన సందర్భంలో పేర్కొన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. రాష్ట్రంలో విస్తరణ గురించి సంస్థ పెద్దగా ప్రస్తావించని వైనాన్ని వివరించారు. ఇప్పటికే రూ.3,600 కోట్ల కేస్స్ పరిశ్రమ గుజరాత్‌కు, కార్నింగ్ సంస్థ తన రూ.1100 కోట్ల పెట్టుబడిని చెన్నైకి తరలించిందని తెలిపారు.

అసెంబ్లీలో జగదీశ్‌రెడ్డి నిలదీసినా...

రైతుల విషయంలో ఇటీవలి అసెంబ్లీ సమావేశాల్లో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తే సమాధానం చెప్పకుండా దాటవేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విద్యుత్తు సంస్కరణల్లో భాగంగా వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టే ప్రతిపాదనను ఆమోదిస్తున్నారా? తిరస్కరిస్తున్నారా? అని అడిగితే రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని చెప్పారు.

ప్రజల గొంతుక అవుతాం

తమ విజ్ఞప్తిని సావధానంగా విన్న విద్యుత్తు నియంత్రణ మండలి ఈనెల 23న పబ్లిక్ హియరింగ్ ఉన్నదని, ఆరోజూ వాదన వినిపించాలని సూచించిందని కేటీఆర్ చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకే తాము ముందే మండలికి విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. 23న తమ బృందం వచ్చి వాదన వినిపిస్తుందని స్పష్టం చేశారు. బాధ్యతాయుత ప్రతిపక్షంగా ప్రజలకు అండగా ఉంటామని చెప్పారు.

పెంచితే 2014కు ముందు పరిస్థితే: జగదీశ్‌రెడ్డి

విద్యుత్తు సంస్థలు చేసిన ప్రతిపాదనలను ఆమోదిస్తే తెలంగాణలో మళ్లీ 2014కు ముందున్న పరిస్థితి వస్తుందని విద్యుత్తుశాఖ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి వివరించారు. ప్రభుత్వ ప్రతిపాదనలు యువత ఉపాధికి గొడ్డలిపెట్టులా మారాయని, రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతిసే ప్రతిపాదనలను తిరస్కరించాలని నియంత్రణ మండలికి విజ్ఞప్తిచేశారు. పేదలకు, పారిశ్రామికవేత్తలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

లోకం పోకడ



కాంగ్రెస్‌పై నిరుద్యోగుల కదనభేరి

హైదరాబాద్, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్‌పై నిరుద్యోగులు కదనభేరి మోగించారు. తమకు అన్యాయం చేసిన హస్తం పార్టీకి ఎలాగైనా సరే గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకున్నారు. సోమవారం రాత్రి అశోక్‌నగర్‌లో సమావేశమైన నిరుద్యోగులు.. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల్లో పోరాటానికి సిద్ధమయ్యారు. ఆయా రాష్ట్రాలకు వెళ్లి కాంగ్రెస్ ఓటమే ధ్యేయంగా ప్రచారం చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది.

ఫలితాల్లోపే విచారణ ముగించాలి

మొదటిపేజీ తరువాయి...

దారితీస్తుంది' అని వ్యాఖ్యానించింది. దీనిపై పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది కపిల్‌సిబల్ స్పందిస్తూ.. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో-29 తీసుకువచ్చిందని చెప్పారు. దాదాపు 14 ఏండ్ల తర్వాత తొలిసారి గ్రూప్-1 పరీక్ష జరుగుతున్నదని వివరించారు. మరోసారి వీటిని భర్తీ చేయడం జరగదని అన్నారు. ఈ సారి అవకాశం కోల్పోతే, జీవితంలో తుది చాన్స్ ఉండదని చెప్పారు. అందువల్ల జీవో 29పై స్పష్టత వచ్చే వరకు పరీక్షలు నిర్వహించవద్దని కోరుతున్నట్టు నివేదించారు. మధ్యలో సీజేఐ జోక్యం చేసుకొంటూ.. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏ విధంగా పరీక్షలు వాయిదా వేయాలని ఆదేశించగలమని ప్రశ్నించారు. ఇది అసాధారమైన విషయం అని గుర్తుచేశారు. ఇందుకు సిబల్ బదులిస్తూ.. వేలాది మంది అభ్యర్థులకు సంబంధించిన అంశమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్సెస్ బిపేంద్రయాదవ్ కేసులోని తీర్పు వివరాలను బెంచ్ ముందుంచారు. నష్టపోతున్న అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతున్నామని అన్నారు. మరోసారి సీజేఐ బెంచ్ స్పందిస్తూ.. తమ తుది తీర్పుకు లోబడే నియామకాలు జరపాల్సి ఉంటుందని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో వెల్లడించిన విషయాన్ని గుర్తుచేసింది.

తుది విచారణ సత్వరమే ముగించండి

గత నెల 31న ఈ కేసు రాష్ట్ర హైకోర్టు ముందు విచారణకు వచ్చిందని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ అడ్వకేట్ నిరంజన్‌రెడ్డి ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. టీజీపీఎస్సీ ఇప్పటికే ఈ కేసులో హైకోర్టు ముందు కౌంటర్ ఫైల్ చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం తమ వాదనలను కౌంటర్ రూపంలో అందజేయనుందని వివరించారు. తమ తుది తీర్పుకు లోబడే.. నియామకాలు జరపాల్సి ఉంటుందని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొందని గుర్తుచేశారు. నవంబర్ 20న హైకోర్టులో తదుపరి విచారణ జరుగనుందని చెప్పారు. సీజేఐ జోక్యం చేసుకుంటూ ఫలితాల విడుదలకు ముందే ఈ కేసులో తుది విచారణ ముంగించాలని హైకోర్టుకు సూచించినట్టు వెల్లడించారు. పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్టు స్పష్టం చేశారు.

మూర్ఖంగా సర్కారు: దాసోజు శ్రవణ్

గ్రూప్-1 విషయంలో రేవంత్ సర్కారు మూర్ఖత్వంతో వ్యవహరిస్తున్నదని బీఆర్ఎస్ నేత, న్యాయవాది దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. సుప్రీంకోర్టులో విచారణ అనంతరం ఢిల్లీలో శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. గ్రూప్-1 అభ్యర్థుల తరపున న్యాయపోరాటం చేసేందుకు తాము సుప్రీంకోర్టును ఆశ్రయించామని తెలిపారు.

'జీవో29తో బీసీలకు అన్యాయం'

హైదరాబాద్, అక్టోబర్21 (నమస్తే తెలంగాణ): జీవో 29తో బీసీలకు తీవ్ర అన్యాయం వాటిల్లుతున్నదని, ఆ జీవోను వెంటనే రద్దు చేయాలని కోరుతూ బీసీ మేధావుల ఫోరం సోమవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రాజ్‌భవన్‌లో కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, పల్లె రవి కుమార్, జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, కుందారం గణేశ్‌చారి, చెరుకు సుధాకర్, బాలగోని బాలరాజు, బత్తిని సిద్ధేశ్వర్, సంగం సూర్యారావు, చామకూర రాజు, బత్తిని లత, బంగారు నర్సింహసాగర్, కేవీ గౌడ్, ఎర్రమాద వెంకన్న, ఒం టెద్దు నరేందర్ మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్, జీవో 29 ద్వారా గ్రూప్-1 రిక్రూట్‌మెంట్‌లో మొత్తం అగ్రవర్ణాలే ఎంపికయ్యే ప్రమాదముందని హెచ్చరించారు.

గ్రూప్-1 మెయిన్స్‌కు 72% హాజరు

హైదరాబాద్, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ) : గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలపై వారం రోజులపాటు ఉద్రిక్తులు కొనసాగగా.. సోమవారం పరీక్షలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు రాష్ట్రవ్యాప్తంగా 46 సెంటర్లలో జరిగిన జనరల్ ఇంగ్లిష్ పరీక్షకు 22,744(72.4 శాతం) మంది హాజరైనట్టు అధికారులు ప్రకటించారు. మొత్తం 31,383 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 8,639 మంది పరీక్షకు గైర్హాజరైనట్టు వెల్లడించారు. పరీక్షకు నిమిషం ఆలస్యమైనా అనుమతించలేదు.

గ్రూప్-1 తేలేదాకా న్యాయపోరాటం

- జీవో 29తో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం
- గ్రూప్-1 అభ్యర్థులకు ఆవేదనను పట్టించుకోకపోవడం దుర్మార్గం
- జీవో46 బాధితుల పక్షాన కొట్లాడుతం
- మూసీ పేరిట దోపిడీ పై మాట్లాడొద్దా?
- పోరాడాల్సిన బాధ్యత మీడియాపై ఉంది
- జర్నలిస్టులంటే మాకు ఎనలేని గౌరవం
- అవమానించాననడం పూర్తి అబద్ధం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చిత్రంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కోవలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, బాల్కసుమన్, గాదరి కిషోర్, నన్నపునేని నరేందర్

హైదరాబాద్, అక్టోబర్ 21(నమస్తే తెలంగాణ): గ్రూప్-1పై తాము నిరుద్యోగులపక్షాన లేవనెత్తిన అంశాలను సుప్రీంకోర్టు ఎక్కడా వ్యతిరేకరించలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. జీవో 29పై తుది తీర్పు వచ్చేదాకా ఫలితాలు విడుదల చేయవద్దని, పిటిషన్‌పై వేగంగా విచారణ చేయాలని హైకోర్టుకు సూచించిందని చెప్పారు. కోర్టుల్లో కేసులు తేలేదాకా గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని, వారి తరపున న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లకు జీవో-29 తూట్లు పొడుస్తున్నదని మండిపడ్డారు. కాబట్టి దేశంలోనే అత్యుత్తమ న్యాయవాదిని నియమించి, హైకోర్టులో వాదనలు వినిపిస్తామని చెప్పారు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాలేరు వెంకటేశ్, కోవలక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, బాల్కసుమన్, గాదరి కిషోర్, నన్నపునేని నరేందర్‌తో కలిసి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రూప్-1పై సుప్రీంకోర్టులో కేసు వేసిందే బీఆర్ఎస్ అని చెప్పారు. 'ఇటీవల అభ్యర్థుల కోరిక మేరకు నేను అశోక్‌నగర్ వెళ్లేందుకు సిద్ధమవుతుండగా మిమ్మల్ని అరెస్ట్ చేసేందుకు వందల సంఖ్యలో పోలీసులు ఇక్కడ మోహరించారు. మేమే మీ దగ్గరికి వస్తాం అని అభ్యర్థులు తెలంగాణ భవన్‌కు వచ్చారు. సాయం చేయాలని మమ్మల్ని కోరారు. అప్పటికే ఆలస్యమైనా ప్రయత్నిద్దామనే ఉద్దేశంతో గురువారం సాయంత్రం బీఆర్ఎస్ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్ నేతృత్వంలో 10 మంది అభ్యర్థులను ఢిల్లీకి పంపించాం. ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్‌తో మాట్లాడి పిటిషన్ వేశాం. అర్జంట్ మెన్షన్ కోరితే శుక్రవారం కేసు విచారిస్తారని భావించాం. కోర్టు సోమవారం విచారణ చేపట్టింది. పరీక్ష ప్రారంభమైన నేపథ్యంలో జోక్యం చేసుకునేందుకు కోర్టు నిరాకరించినా, ఇదే సమయంలో రెండు మంచి మాటలు చెప్పింది. హైకోర్టులో రిట్ పిటిషన్‌పై తుది తీర్పు వెలువరించేదాకా ఫలితాలు ప్రకటించొద్దని టీజీపీఎస్సీని ఆదేశించింది' అని కేటీఆర్ వివరించారు. రిట్ పిటిషన్‌పై తొందరగా నిర్ణం తీసుకోవాలని ఆదేశించినట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో జీవో-29పై కేసులో బీఆర్ఎస్ కూడా ఇంప్లీడ్ అవుతుందని స్పష్టంచేశారు.

రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు

దేశంలోనే ఎక్కడా లేని విధంగా 95 శాతం పోస్టు లు లోకల్ అభ్యర్థులకు దక్కేలా కేసీఆర్ ప్రభుత్వం జీవో-55 తీసుకొచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు న్యాయం కల్పించామన్నారు. కానీ ఆ స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ ప్రభు త్వం జీవో 29ని తెచ్చి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్ పిల్లలకు అన్యాయం చేస్తూ, తెలంగాణేతరులకు ప్రయోజనం కల్పించిందని విమర్శించారు. ఓపెన్ కోటా అనేది ఎవరికీ రిజర్వ్‌డ్ కాదని, కానీ జీవో 29 రిజర్వ్‌డ్‌గా మారిందన్నారు. ఈ జీవోతో అన్యాయం జరుగుతుందని జూన్, జూలై నుంచే చెప్తున్నామన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు అసెంబ్లీలో మాట్లాడారని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్ పలుమార్లు ప్రెస్‌మీట్ పెట్టి, వినతుల రూపంలో ప్రభుత్వానికి వివరించారన్నారు. అయి నా ప్రభుత్వం మూర్ఖపు వైఖరి అవలంబించిందని మండిపడ్డారు. రాష్ట్రంలో దాదాపు 30 వేల మంది మెయిన్స్ రాస్తున్నారని, ప్రభుత్వం వారిని ప్రశాంతంగా ఉండనీయలేదని, బలహీన వర్గాల పట్ల తన వ్యతిరేకతను నిరూపించుకున్నదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో 1.60 లక్షల ఉద్యోగాలు ఇచ్చినా, ఇవ్వలేదని విష ప్రచారం చేశారని, అశోక్‌నగర్‌కు పోయి.. చాయ్ తాగి, ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి ఇప్పుడు అన్యాయం చేశారని నిప్పులు చెరిగారు. గ్రూప్-1తోపాటు జీవో 46 బాధితులకు అండగా సుప్రీంకోర్టులో పోరాడుతామని, గ్రూప్-4లో పోస్టులు బ్యాక్‌లాగ్ పోకుండా కొట్లాడుతామని స్పష్టంచేశారు.

> *ఎన్నికల ముందు రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి అశోక్‌నగర్ వచ్చి ఓట్ల కోసం రెండు లక్షల ఉద్యోగాలిస్తామని ప్రగల్భాలు పలికింండ్రు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి అటు ఇటు ఏడాదవుతున్నది. మరి ఈ ఉద్యోగాలు ఎక్కడపోయినయ్. ఢిల్లీలో ఉన్న రాహుల్‌గాంధీ రెండు లక్షల ఉద్యోగాల లెక్కలతో అశోక్‌నగర్ వస్తే సన్మానించేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నరు.* -కేటీఆర్

> *జీవో 29 రాజ్యాంగ విరుద్ధమని, లోకల్ కోటాలో నాన్ లోకల్ వారికి అవకాశాలిస్తున్నారని గ్రూప్-1 అభ్యర్థులు ఆధారాలు చూపుతూ రిపెడ్యూల్ చేయాలని కోరితే ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం. ఎగ్జామ్స్ వాయిదా విషయంలో మూర్ఖంగా, మొండిగా వ్యవహరించింది. ప్రభుత్వం భేషజాలకు పోయి గ్రూప్-1 అభ్యర్థులను తీవ్ర ఇబ్బందులు పెట్టింది. వాళ్లు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయకుండా చేసింది.* -కేటీఆర్

రాహుల్.. రెండులక్షల ఉద్యోగాలేవి?

ఎన్నికల ముందు రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి అశోక్‌నగర్ వెళ్లి నిరుద్యోగులకు ఏడాదిలో ఇస్తామని హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు ఏవని కేటీఆర్ నిలదీశారు. రాహుల్ వచ్చినప్పుడు తాము సెక్యూరిటీ ఇచ్చి పంపిస్తే, ఇప్పుడు ప్రజాపాలన అని గొప్పలు చెప్తున్న సర్కారు తమను ఎందుకు అడ్డుకుంటున్నదని కేటీఆర్ ప్రశ్నించారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నివాళులర్పించేందుకు వెళ్తున్న ఐపీఎస్ అధికారిగా పనిచే